కేసుల్లో శిక్ష శాతం పెంచాలి

● ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 30 : జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసుల వివరాలను అడిగి తెలుసుకొని చార్జీషీట్ అయిన కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు కోర్టు అధికారులు కృషి చేయాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కోర్టు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చార్జీషీట్ అయిన కేసుల్లో త్వరగా సీసీ నెంబర్లు పొందాలని, గ్రేవ్ కేసులు అక్విట్ అయితే అధికారులకు తెలిపి వెంటనే పైకోర్టుకు అపిల్ చేయాలని సూచించారు. ఫోక్సో, రేప్, మర్డర్ తదితర కేసులను టార్గెట్ పెట్టుకోని నేరస్తులకు శిక్ష లు పడే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు రజిత, ప్రసాద్, పరమేశ్, సాయిబాబా, లక్ష్మణ్ ఉన్నారు.

వాస్తవాలను పరిశీలించాలి

ప్రజల ఫిర్యాదులపై వాస్తవాలను పరి శీలించి త్వరగా పరిష్కరించాలని ఎస్పీ తోట శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తం గా 11 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిస్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు తెలిపారు.

అదనపు కలెక్టర్‌గా లక్ష్మీనారాయణ

అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న లక్ష్మీనారాయణ

గద్వాల, సెప్టెంబర్ 30 : జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా లక్ష్మీనారాయణ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన కలెక్టర్ సంతో ష్‌ను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన జీహెచ్ఎంసీ హైదరాబా డ్‌లో ల్యాండ్ అక్విజేషన్ విభాగంలో పని చేసి జిల్లాకు అదనపు కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు. కలెక్టరేట్ ఏవో వీరభద్రప్ప, కార్యాలయ సిబ్బంది, అధికారులు అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాం క్షు తెలిపారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆల జన్మదిన వేడుకలు

ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట, సెప్టెంబర్ 30 : దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా భారీ కేక్‌కట్ చేసి పంచిపె ట్టారు. అంతకుముందు విద్యార్థి సంఘం నాయకులు కటికే శ్రీనివాసులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కోటిలింగేశ్వర ఆలయంలో అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకే శి, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ జయమ్మ, రామాపురం సింగిల్ విండో చైర్మన్ వాసుదేవారెడ్డి, చెన్నకేశవరెడ్డి, బాబురెడ్డి, ప్రశాంత్, ప్రసన్నలక్ష్మి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సింగిల్‌విండో డైరెక్టర్లు, మార్కెట్ మాజీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ఖిల్లాఘణ పుర్, సెప్టెంబర్ 30 : మండలకేంద్రంలో గణపసముద్రం ముంపు రైతులకు పంట నష్టపరిహారంపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లులు సోమవారం మండల కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపసముద్రంలో దాదాపు 38 8 ఎకరాల భూమి చెరువు లో మునిగిపోతుందని, రైతులకు ఇప్పటికే వివరాలు అందజేశామన్నారు. ముంపు రైతులు మాత్రమే భూమి పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ ఇవ్వాలని, ఈ కార్యక్రమం పది రోజులపాటు కొనసాగుతుందని అ సమయంలో పు రైతులు తమ వివరాలను అందజేయాలని సూచించారు. అనంతరం ముంపు రైతులకు ఎకరాకు రూ.25లక్షలు పరిహారం చెల్లించిన తర్వాతనే పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

మల్దకల్, సెప్టెంబర్ 30 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ మండల నాయకుడు శేఖర్ పేర్కొన్నారు. మల్దకల్, నేతువానిపల్లి, తాటికుంట, మద్దెలబండ గ్రామాల్లో పార్టీ జిల్లా నాయకుడు బాసు హనుమంతునాయుడు ఆదేశాల మేరకు సోమవారం బీఆర్ఎస్ నేతలు పర్యటించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలస్థాయి కార్యకర్తల సమావేశాన్ని త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసీఆర్ సకాలంలో అందరికీ రుణమాఫీ చేయడంతోపాటు రైతుబంధును అకౌంట్లలో జమచేసేవారన్నారు. నేటి కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎలాంటి పథకాలు అందడం లేదన్నారు. సమావేశంలో నాయకులు రాము, తిరుమలేశ్, వీరేశ్, భాస్కర్, కామేశ్, నర్సింహులు, జనార్దన్, వెంకటన్న, శివ, నాయకులు పాల్గొన్నారు.

డీఎస్సీలో పలువురి ప్రతిభ

అయిజ/మానవపాడు/ధరూరు/గట్టు/కొత్తకోట, సెప్టెంబర్ 30 : డీఎస్సీ-2024 ఫలితాల్లో జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లావాసులు ప్రతిభ చాటారు. అయిజ మండలం కుటుక నూల్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు హిందీలో జోగులాంబ గద్వాల జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించాడు. శ్రీనివాసులు డీఎస్సీకి ఎంపికకావడంతో తల్లిదండ్రులు, మిత్రులు అభినం డించారు. అలాగే మానవపాడు మండలం అమరవాయి గ్రామానికి చెందిన కబులాసాబ్ తెలుగు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు జిల్లా స్థాయిలో టాపర్‌గా నిలిచాడు. తెలుగు పండి టో 80, స్కూల్ అసిస్టెం టో 79.5 మార్కులు సాధించాడు. ధరూరు మండలం మార్లబీడు గ్రామానికి చెందిన ఎ.నరేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో జిల్లా స్థాయి రెండో ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కుటుంబసభ్యులు నరేశ్‌ను అభినం డించారు. గట్టు మండలం ఆరగిద్ద, బోయలగూడెం, గట్టు, ఆలూరు, మాచర్ల, బలి ర్ద గ్రామాలకు చెందిన పలువురు అభ్యర్థులు డీఎస్సీ ఫలితాల్లో సత్తాచాటారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన ముంత రమేశ్ ఎస్ జీటీలో జిల్లా స్థాయి నాలుగో ర్యాంకు సాధించాడు. దీంతో మాజీ సర్పంచ్ రాణి, గ్రామస్తులు అభినం డించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

వీపనగండ్ల, సెప్టెంబర్ 30 : పంటను అడవిపందుల బెడద నుంచి కాపాడుకునేందుకు ఏర్పాటు చేసిన కరెంట్ కంచెకు తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని సంగినేనిపల్లి గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. సంగినేనిపల్లికి చెందిన పరమేశ్ మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు ఇనుప కంచెకు విద్యుత్‌తీగను ఏర్పాటు చేశారు. అయితే, వల్లభా పురం తండాకు చెందిన కాట్రావత్ నారాయణ (58) సొంత పని నిమిత్తం సంగినేనిపల్లికి నడు చుకుంటూ వెళ్తున్న క్రమంలో కరెంట్ కనెక్షన్ ఇచ్చిన తీగకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి సీఐ నాగ భూషణం, ఎస్సై రాణి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిబంధనలకు విరుద్ధంగా కంచెకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన రైతు పరమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్ద రు కుమారులు, కూతురు ఉన్నారు.

ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరిస్తాం

● కలెక్టర్ సంతోష్

బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, సెప్టెంబర్ 30 : ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కారం చేస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 42మంది తమ సమస్యల పరిష్కారం కోసం దర ఖాస్తు చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన దర ఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తారని కావున వారి సమస్యలు పరిష్కరించ డానికి అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు, నర్సింగ్‌రావు, ఆర్డీవో రాంచందర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లులు తనిఖీ చేయాలి

● కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ) : సీఎంఆర్ బియ్యం సేకరణ వేగవంతం చేయాలని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులతో సీఎంఆర్ రైస్ సేకరణపై సమీక్ష నిర్వహించారు. గత సమీక్షలో మిల్లర్ల నుంచి రోజు వారీగా సేకరించాల్సిన బియ్యం సేకరించక పోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం ఇవ్వని రైస్ మిల్లుల్లో తనిఖీ చేయాలని వానకాలం సీజన్‌లో ఇచ్చిన వడ్లు వాస్తవంగా ఉన్నాయా లేదా అనేది తనిఖీ చేయాలని, నిల్వలు లేనిపక్షంలో కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. రెండు రోజుల్లో రైస్ మిల్లుల తనిఖీ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని, రైస్ మిల్లర్ల నుంచి బియ్యం ఇప్పించే బాధ్యత డిప్యూటీ తాసీల్దార్‌లు తీసుకోవాలని ఆదే శించారు. కాలయాపన చేసిన, నిర్లక్ష్యం వహించిన సివిల్ సప్లైయ్ డీటీలపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అక్టోబర్ 5న వరి కొనుగోలుపై జిల్లా స్థాయి సమావేశానికి ఏర్పాట్లు చేయాలని సివిల్ సప్లయ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, ఏఈవోలు పాల్గొనేలా చూడాలన్నా రు. సమీక్షలో అదనపు కలెక్టర్ ఎం నగేశ్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్, డీఏవో గోవింద్ నా యక్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజావాణి ఫిర్యాదులతోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే ప్రజావాణి ఫిర్యాదులను కూడా త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని మరో అదనపు కలెక్టర్ నగేశ్‌తో కలిసి గంగ్వార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ప్రజావాణిలో చేసుకున్న జిల్లా దరఖాస్తులను అక్టోబర్ 3వ తేదీలోపు పరిష్కారం చేయాలన్నారు. ఇప్పటి వరకు 297 దరఖాస్తులు సీఎం ప్రజావాణి నుంచి వచ్చాయని, వీటిలో 114 ఫిర్యాదులు పరిష్కరమయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదే శించారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి

ఉపాధి హామీ కూలీలకు 2025-26లో అత్యధిక పని డిూలు కల్పించేందుకు పకడ్బందీగా ప్రణా ళికలు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదే శించారు. సోమవారం కలెక్ట రేట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా పరిషత్, ఎంపీడీవోలు, ఏపీవోలతో సమీక్ష నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం 2025-26లో పనుల ఎంపికకు తయారు చేయవల్సిన ప్రణా ళిక, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామ సభల ఎంపికలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ఉమాదేవి, జెడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్‌డీవో రమమహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితులకు జైలుశిక్ష

● ఎస్పీ రావుల గిరిధర్

పాన్‌గల్, సెప్టెంబర్ 30 : మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన గాలిగళ్ల మునిస్వామి, మైబూసమ్మలపై హత్యాయత్నం కేసులో అదే గ్రామానికి చెందిన నవసోళ్ల శేఖర్‌పై సీనియర్ సివిల్ జడ్జి రజనీ నాలుగు సంవత్సరాలు జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఫిబ్రవరి 1న పాన్‌గల్ మండలంలోని కేతేపల్లి గాలిగళ్ల మునిస్వామి తన ఇంటిముందు బాత్రూం మోరి కాల్వ విషయంలో అదేగ్రామానికి నవుసోళ్ల శేఖర్ వాగ్వివాదాలు చేసుకున్నారు. ఇదేక్రమంలో నవుసోళ్ల శేఖర్ పాతక క్షు దృష్టిలో పెట్టుకొని బాత్రూం మోరి విషయంలో గొడ్డలితో మైబూసమ్మ తలపై కొట్టగా తీవ్ర గాయాలై రక్తస్రావం అయింది. అడ్డుగా వచ్చిన మునిస్వామిని కూడా తీవ్రంగా కొట్టాడని ఈ విషయంలో కేసు నమోదు చేశాయగా సోమవారం వాదోపవాదనలు విన్న సీనియర్ సివిల్ జడ్జి రజనీ నవుసోళ్ల శేఖర్‌కు నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ నాగభూషణం రావు, ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

గిరిజనుల పోరాటాలతోనే పట్టాలు సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖిల్లాఘణ పుర్, సెప్టెంబర్ 30 : గిరిజన రైతుల పోరాటాలు, అందో ళనలతోనే సాగుచేస్తున్న భూములకు పట్టాలు పొందవచ్చని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాములు, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ అన్నారు. మామిడిమాడ శివారులోని ముందరితండా సమీపంలోని కోళ్లఫేడ్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని మామిడిమాడ శివారులోని, వెనికితండా, ముందరితండా, మోడీబాయితండా, బక్కతండా, కర్కేతండా, అముదంబండతండా, భీమునితండా, మీట్యాతండా, చిన్నపీరుతండా, షాపూర్ గ్రామ శివారులోని 491ఎకరాల భూములు రెవెన్యూ రికార్డుల్లో ఈ భూములు రాజా మోహన్ కరణ్ బహద్దూర్, శ్యాంకరణ్ బహద్దూర్ పేరున ఉన్నాయి. ఈ భూములను వంద సంవత్సరాలుగా వివిధ గిరిజన తండాలకు చెందిన 410 మంది రైతులు ఈ భూములను సాగుచేస్తున్నారన్నారు. భూములు సాగుచేసే వారికే పట్టాలు ఇవ్వలని డిమాండ్ చేశారు. మెత్తం 491 ఎకరాల భూమిలో కేవలం 132 ఎకరాల భూమిలో గుట్టలు ఉన్నాయి, మిగిత 359 ఎకరాల భూమిలో 410 మంది రైతులు ఆ భూములను సాగుచేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి పాల ముకు జిల్లాలో చాలా తండాలోని గిరిజనులకు 10వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. కేవలం ఖిల్లాఘణ పుర్ మండలంలోనే గిరిజనతండాలకు చెందిన రైతులకు మాత్రమే పట్టాలు రాలేదని ఈ విషయం తెలిసి రాష్ట్ర నాయకులతో కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకు అతీతంగా ముందుకొచ్చి గిరిజనులకు పట్టాలు రావడానికి కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ తండాలకు చెందిన గిరిజనులతో భూప ట్టాల సాధన కమి టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మ, ఆంజనే యులు, రాజు, గిరిజన నాయకులు గోపాల్, తిరుపతి, రమేశ్, బాధ్య నాయక్, దాస్య పాల్గొన్నారు.

తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి

● సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి

పెద్దమందడి, సెప్టెంబర్ 30 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి రైతులు కృషి చేయాలని సింగిల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో అర్థ వార్షిక సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమందడి సింగిల్ విండో సొసైటీ ద్వారా ఎల్‌టీ లోన్ తీసు కున్నటువంటి రైతులు సకాలంలో చెల్లించాలని కోరారు. కొన్ని గ్రామాల్లో రైతులు ఎల్‌టీలోన్ తీసుకొని చెల్లించే గడువు కూడా ముగిసిన లోన్ కట్టలేదని పేర్కొన్నారు. అదేవిధంగా క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, రూ.2 ల క్ష పైబడి ఉన్న వారికి ఇంకా రుణమాఫీ జరగలేదని వారికి కూడా త్వరలోనే జరు గుతుందన్నారు. దీర్ఘకాలిక రుణాలకు ఓటీఎస్ ఇస్తే తమ రుణాలను కట్టుకుంటామని పలువురు రైతులు సభా దృష్టికి తీసుకొచ్చారు. రైతులు అడు గుతున్న ఓటీఎస్ గురించి చైర్మన్ దృష్టికి తీసుకెళ్తామని సింగిల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. కార్య క్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సత్యరెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, సీఈవో జగ డ్వీర్‌రెడ్డి, విండో కార్యవర్గ సభ్యులు, రైతులు ఉన్నారు.

సమాజంలో అందరూ సమానులే..

గట్టు, సెప్టెంబర్ 30 : సమాజంలో అందరూ సమానులేనని ఎస్సై కేటీ మల్లేశ్ స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని గొర్లఖాన్ దొడ్డిలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రజల మధ్య అంటరానితనం, రెండు గ్లాసుల విధానం ఉండొద్దన్నారు. ఇలాంటి చర్యలు అమలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఆర్ఐ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప పాల్గొన్నారు.

సబ్సిడీ డిక్లరేషన్ పత్రాలు అందజేత

కొత్తకోట, సెప్టెంబర్ 30 : ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500కే గ్యాస్ సిలిండర్లను సబ్సిడీ డిక్లరేషన్ పత్రాలను కాంగ్రెస్ నాయకులు సోమవారం పట్టణ కేంద్రంలోని పదో వార్డులో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, నాయకులు బోయేజ్, కృష్ణారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, పెంటన్నయాదవ్, సాయిలుయాదవ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఏఎస్సై లక్ష్మయ్యకు సన్మానం

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై లక్ష్మయ్యను సోమవారం ఎస్పీ తోట శ్రీనివాస రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో లక్ష్మయ్య 36 సంవత్సరాలపాటు సర్వీస్ అందించి ఉద్యోగవిరమణ పొందరన్నారు. కార్యక్రమంలో అధికారులు సతీశ్‌కుమార్, నాగేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు..

పాన్‌గల్, సెప్టెంబర్ 30 : మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని సోమవారం బాలీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు శాలువాతో సన్మానించారు. డీసీసీబీ చైర్మన్‌గా రైతులకు మేలు చేకూరేలా రుణాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగయ్య, కురుమయ్య, స్వామి, ఎల్లయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అంటరాని తనం నేరం

మల్దకల్, సెప్టెంబర్ 30 : అంటరానితనం నేరమని దీనిని అనుసరించిన వారిపై చర్యలు తప్పవని ఆర్ఐ నాగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అమరవాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని కూలాలు, అన్ని మతాల వారు ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి జీవించాలని సూచించారు.

హెచ్ఎం ఔదార్యం

● విద్యావలంటరీకి వేతనం అందజేత

వేతనాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

పెద్దమందడి, సెప్టెంబర్ 30 : మండలంలోని మోజర్ల ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే, పాఠశాలలో హెచ్ఎం యుగంధర్ ఒక్కడే ఉన్నందున విద్యార్థులకు విద్యాబోధన సరిగ్గా అందడం లేదు. దీంతో హెచ్ఎం, విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు గ్రామానికి చెందిన రాజేశ్వరిని నెలకు రూ.4 వేల చొప్పున వేతనంగా ఇస్తూ విద్యావలంటీర్‌గా నియమించారు. కాగా, మోజర్ల గ్రామస్తు డైు వడ్డె కృష్ణయ్య చిలకటోనిపల్లి పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో రాజేశ్వరికి గౌరవ వేతనంగా మూడు మాసాలకుగానూ రూ.12 వేలను కృష్ణయ్య చెల్లించారు. దీంతో సొంత ఊరి విద్యార్థుల చదువు కోసం ఔదార్యం చాటుకున్న కృష్ణయ్యను హెచ్ఎంలు యుగంధర్, శివరాజ్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వరప్రసాద్, ఎంఈవో విష్ణు సోమవారం అభినం డించారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

అయిజ, సెప్టెంబర్ 30 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని కరస్పాండెంట్ మహేంద్ర పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ, దసరా వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహి ళు, విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడి, బొడ్డెమ్మ ఆడారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి వేషా ధారణలో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

● ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

పాన్‌గల్, సెప్టెంబర్ 30 : సమాజంలో ఉపా ధ్యా యుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పేర్కొన్నారు. మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జీహెచ్ఎం నరేందర్ ఉద్యోగవిరమణకు సోమవారం ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యావ్యవస్థ బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మేధావుల ఆలోచనలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులను కేటా యించాలని కోరారు. అనంతరం జీహెచ్ఎం నరేందర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవిప్రసాద్, కృష్ణయ్య, కిర ణ్‌కుమార్ పాల్గొన్నారు.

శరన్నవరాత్రుల ఉత్సవాలకు మంత్రులకు ఆహ్వానం

మంత్రి జూపల్లికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఈవో

అలంపూర్, సెప్టెంబర్ 30 : అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగులాంబ శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు మంత్రులను ఈవో పురేందర్‌కుమార్ ఆహ్వానించారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిలను సోమవారం ఆహ్వానించారు. ఈనెల 3 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరినట్లు ఈవో తెలిపారు.

ఎస్పీ ప్రజావాణికి 12 ఫిర్యాదులు

వనపర్తిటౌన్, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ మండలాల నుంచి 12